# విజయవాడలో "ఆయుష్క"



రష్యన్ జానపద సంగీత నృత్య ప్రదర్శనలో ఒక దృశ్యం

భారత్-రష్యా సాంస్కృతిక సంబంధాలు ఈనాటివి కావు. అవి శతాబ్దాల తరబడి బలపడి వస్తున్న అవినాభావ కళా(హృదయ) బంధాలు. చారిత్రక సంధ్యలోకి దృష్టిని మళ్లించినట్లయితే 15వ శతాబ్దివాడైన రష్యా యాత్రికుడు అఫ్నాసి నికిటాన్ భారతదేశాన్ని సందర్శించి, నాటి సాంస్కృతిక వైభవాన్ని ప్రశంసించి వెళ్ళాడు.

కాగా 17వ శతాబ్దంలో భారతీయ వర్తకులు వోల్గా డెల్టాలో నివసించి ఉభయ దేశాల వాణిజ్య, సామాజిక, సాంస్కృతిక బంధాల్ని దృఢతరం చేశారు. అలాగే ఆర్మేనియన్ బేహారులు కలకత్తా వీధులలో తమ కళాసంపదల్ని అమూల్యంగా విక్రయించారు. ఇది మొన్నటి కథ.

స్వాతంత్ర్యం వచ్చాక ఇండో-సోవియెట్ మైత్రీ బంధం మరీ బలపడింది. అందులో భాగంగానే "ఇస్కస్" సంస్థ అవతరించింది. ఎన్నో భారతీయ సాంస్కృతిక బృందాలు సోవియెట్ సందర్శించాయి. రష్యన్ బృందాలు ఇండియాకి వచ్చాయి.

విజయవాడలో కూడా ఆగస్టు 11వ తేదీన సోవియెట్ జానపద కళాకారుల బృందం చక్కటి సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చి ఈ భావ బంధాన్ని బలపరిచింది. 25 మంది కళాకారులున్న ఈ బృందానికి మైఖేల్ తిఖనోవ్ నాయకత్వం వహించారు. మద్రాసులోని సోవియెట్ కాన్సలేట్ జనరల్ కార్యాలయంలో సాంస్కృతిక విభాగం అధిపతి వి.పి. ఖ్మేల్చేవ్ అతిథిగా వచ్చారు. 'ఇస్కస్ నాయకుడు శ్రీ సుబ్బరాజు స్వాగతం చెప్పారు. విజయవాడ నగర పాలక సంస్థ మేయర్ శ్రీ జంధ్యాల శంకర్ శ్రీ తిఖనోవ్‌కి మెమెంటో ప్రదానం చేశారు.

"ఆయుష్క" అనే పేరుతో సంస్థగా ఏర్పడిన ఈ సోవియెట్ కళాకారులు ఇప్పటికే ఎన్నో దేశాలలో, నగరాలలో ప్రదర్శనలు ఇచ్చారు.

సోవియెట్ జానపద కళారీతులకు ఈ ప్రదర్శన అద్దం పట్టింది. అపురూపమైన ఈ అవకాశాన్ని కలిగించిన విజయవాడ 'ఇస్కస్' కృషి అభినందనీయం.



సోవియెట్ సాంస్కృతిక బృందం నాయకుడు తిఖనోవ్‌కి విజయవాడ మేయర్ డాక్టర్ జంధ్యాల శంకర్ మెమెంటో ఇచ్చినప్పటి చిత్రం

## కాలమ్ దాటని కథ

పొద్దున్నే మధు పరుగెత్తుకొచ్చాడు. ఒక సంతోష వార్త చెప్పాలని వచ్చానన్నాడు. ఏమిటంటే తన అమ్మమ్మ తన ఆస్తిలో కంకిపాడు పొలం రెండెకరాలు ఇస్తానందిట. "రాయించుకో" అన్నాను. ఇప్పుడు రాస్తే మేనమామలు పీక నొక్కేస్తారుట. ఎప్పుడో దఖలు రాసినట్టు రాస్తా నంది" అన్నాడు మధు. "అందుకేం కావాలంటా" నన్నాను. పాతది పది రూపాయిల స్టాంపు కావాలట". అయితే గవర్నరుపేట చెల్లబజారులో వెంకట్రామయ్య అని ఒక స్టాంపు వెండరున్నాడు. అక్కడికెళ్లు. చూడూ! నువ్వు కొత్తగా పోలీసు డిపార్ట్‌మెంట్‌లో మొన్ననే చేరావని మాత్రం చెప్పకు" అన్నాను.

మధు వెంకట్రామయ్య దగ్గరకు వెళ్లాడు. ఆయన తాలూకాఫీసుకు వెళ్లాడని భార్య చెప్పింది. అక్కడికి వెళ్లాడు. వెంకట్రామయ్య కనిపించాడు. వెంకటేశ్వర స్వామి కనిపించినట్లయింది. ఫలానాచోట నుంచి వస్తున్నానని అర్జెంటు. పద్నాలుగేళ్లనాటి స్టాంపు కావా



## టోపీలవ్యాపారం

లన్నాడు మధు". పదిహేను రెట్లు ఎక్కువైతేగాని దొరకదు సార్. నా దగ్గర లేవు. ఒకాయన వున్నాడు సత్యనారాయణపురంలో. ఆయన దగ్గర కనుక్కోండి. నా పేరు చెప్పండి. పది రూపాయిలది వంద కివ్వవచ్చు" అన్నాడు.

సత్యనారాయణపురంలో వున్న సత్యనారాయణని మధు కలిశాడు. ఆయన కాఫీ ఇచ్చి మర్యాద చేశాడు. తప్పకుండా స్టాంపు సంపాయించి పెడతానని వాగ్దానం చేశాడు. అర్జంటు స్టాంపుకు కారణం అడిగాడు. మధు దాచుకోకుండా చెప్పాడు. "మీకు మీ అమ్మమ్మ రాసే పొలం ఆరోజు ఎకరం పదివేలు. ఇప్పుడు లక్ష. కాబట్టి మీకు రెండు లక్షలు లాభం. కాబట్టి సాయంత్రం 4 గంటలకు రాఘవయ్యపార్కుకి రెండు వేలు తీసుకు రండి. స్టాంపు ఇస్తాను. అమ్మమ్మ ఆస్తి రాయించుకుని ఆనందం పొందండి" అన్నాడు సత్యనారాయణ.

మధుకి కోపం వచ్చింది. పట్టలేక "నేను పోలీసాఫీసర్ని" అన్నాడు. వెంటనే "నేను విజిలెన్స్‌లో సైపిస్టుని" అన్నాడు సత్యనారాయణ. మధుకి మతి పోయింది.

"సారీ" అంటూ రెండు వేలు అతని చేతిలో పెట్టాడు మధు.

"బీ హాపీ" అంటూ సొంత స్టాంపు పేపరు మధుకిచ్చాడు సత్యనారాయణ రాఘవయ్య పార్కులో.

—చెరువు ఆంజనేయశాస్త్రి